## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:8

# అధికారము

(Authority)

మత్తయి 10: 1 "ఆయన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్ళగొట్టుటకును, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుటకును, వారికి అధికార మిచ్చెను".

దేవుని ప్రవక్త దీనిని గూర్చి ఇలా చెప్పాడు :

నీబయట ఉన్నది ఒక మనిషి, నీలోపల వున్నది మరొక మనిషి నీలోపల వున్నది. సహజాతీతమైనది, నీ బయట వున్నది భౌతికమైనది. చూశారా? మరియు ఈవ్యక్తి, నీవు దేవుని ఆత్మచేత నడిపించబడినట్లయితే, నీవు ఒక దేవుని యొక్క వర్తమానికుడవై యున్నావు, దేవుని దూత అనగా కూడా అదేమాట, దీనిని వేరుచేయలేవు, దేవుని వర్తమానికుడు లేక దేవునిదూత.

మరియు అతడు అత్యున్నతమైన అధికారమును కలిగియున్నాడు. పరలోకమునుండి వచ్చిన దూత లేక వేదిక నొద్దనిలబడి నదూతయా? వేదికనొద్ద నిలబడినదూత. పౌలు అన్నాడు, "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరిమొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక". (2కొరింథి 12:4, 14–15, గలతీ 1:6–10) పరిశుద్ధాత్మచేత మరియు దేవుని వాక్యముచేత అభిషేకించబడిన దూతదేవునికి ప్రక్కగా నిలబడును (అది నిజము) పరలోకములో అతని అధికారము.

పరలోకమునందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది (మత్తయి 28:18). వెళ్ళండి, నేను మీతో వస్తాను. నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును. భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను" (మత్తయి 16: 18 – 19)

ఓ, ఈ గొప్ప పరిశుద్ధ సంఘము ఈ కార్యములను చేయుటకు తనశక్తిని కేవలము గుర్తించినచో ఎంతబాగుండును. కాని ఎంతో అనుమానము, భయము, వణుకు, "అది జరగదు అనే ఆశ్చర్యము ఆమెలో ఉన్నది". అదివున్నంత వరకు సంఘము ఎన్నడూ తిన్నగా నిలబడలేదు.

మరియు భయము అనేమాట అదృశ్యమైనపుడు, పరిశుద్ధాత్మ సంఘమును సంపూర్ణముగా నియంత్రించినపుడు, అప్పుడు భయములన్నియూ వెడలిపోవును, అప్పుడు ఆసంఘము శక్తిని కలిగియుండును. చూశారా? ఎందుకని పరలోకము కలిగియున్న సమస్తము వారి వెనుక నిలబడియున్నది. వారు సింహాసనమునకు రాయబారులైయున్నారు. పరిపూర్ణముగా, ఒక క్రీస్తురాయబారి అధికారమును కలిగియున్నాడు (2కొరింధి 5:20), మరియు క్రీస్తు కలిగియున్న సమస్తము ఆరాయబారికి చెందును. ఆయన అన్నాడు, "అయిననూ పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునపుడు, మీరు భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు".(అ॥కా 1:8). సాక్షి అనగా ఒకరాయబారి, అయనవచ్చి దేనికో సాక్ష్యమీయవలసివున్నది. పరలోకములో వున్నశక్తి అంతయూ నీచేతులలోనే యున్నది. ఓ, మనము ఎందుకు కూర్చొని యున్నాము, సంఘము గొడ్రాలుగా, జీవములేనిదిగా ఎందుకు పడియున్నది? దానికి కారణము ఈకార్యములను మనము గుర్తించుటలేదు.

సంఘము ఆమె అధికారమును ఎరగనందుకు నేను భయపడుచున్నాను. పరిశుద్ధాత్మతో పుట్టిన మనుషులు వారి అధికారమును గుర్తించుటలేదు లేక సంఘమునకు దేవుడిచ్చిన అధికారమును గుర్తించుటలేదు. "పరలోకరాజ్యపు తాళపు చెవులు నేను మీకు ఇచ్చెదను. మీరు భూమిమీద వేటిని బంధించుదురో అవి పరలోకమందు 'బందించబడును, మీరు వేటిని విప్పుదురో అవి విప్పబడును. సర్పములమీద ప్రతి విధమైన రోగములమీదను, ఓ సమస్తము మీదను మీకు అధికారమిచ్చి యున్నాను. ఏదియు ఎంతమాత్రము మీకు హానిచేయదు". (మార్కు 16:17-18).

మీ విశ్వాసమును రూపించుకోండి. అది విప్పబడునుగాక. దేవుడు తన మార్గమును కలిగియుండనియ్యుడి. దేవుడు దానిని నీకు అనుగ్రహించును.

దేవుడు, అనగా ఆగొప్ప ఆత్మ, ఆదిలో ప్రారంభమనునది లేనప్పుడే ఆయన దేవుడై యున్నాడు. మరియు అప్పుడు నీవు ఆయనలో యుండియున్నావని నీకు తెలియునా? ఇప్పుడు నీవు ఒక క్రైస్తవుడవై యున్నట్లయితే, అప్పుడే నీవు ఆయనలో యుండియున్నావు. ఇప్పుడు అది అలాగైవున్నట్లయితే, దైవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరాకారముగా యేసుక్రీస్తు అను వ్యక్తిలో రూపుదిద్దుకొని యున్నది (కొలస్సీ 2:9), మరియు యేసు సిలువలో చనిపోయినపుడు, నేను ఆయనతో చనిపోయియున్నాను. (రోమా 6:6, 2తిమోతి 2:11-13); ఏలయనగా అప్పుడు నేను ఆయనలో యుండియున్నాను, కారణము ఆయన బయలుపర్చబడిన వాక్య సంపూర్ణతయైయున్నాడు, అలాగే మనమును తరువాత బయలుపర్చబడతామని ఎరిగియున్నాడు, మరియు కల్వరిలో మనము ఆయనతో యుండియున్నాము. ఆయనతో కూడా సమాధిలోనికి వెళ్ళియున్నాము.

మరియు ఆయన పునరుద్ధానములో ఆయనతో కూడా లేపబడియున్నాము, మరియు ఇప్పుడు ఆత్మద్వారా ఆయన కృపాసింహాసనముయొద్దకు కొనిపోబడి క్రీస్తుయేసులో పరలోకస్థలములలో ఎల్లప్పుడు కూర్చుండపెట్టబడియున్నాము (ఎఫెసీ 2:4-6)

ఏలయనగా సహజమైన జీవము విత్తనము ద్వారా క్రిందికి తేబడిన రీతిగా, తండ్రినుండి మొలకెత్తు రీతిగా, తండ్రినుండి తండ్రికి తండ్రినుండి తండ్రికి మొలకెత్తు రీతిగా, ఆప్రకారము క్రీస్తు జీవము మొలకెత్తుచున్నది. ఆకారణముచేతనే ఏలీయా, ఆత్మను 5వేర్వేరు కాలములలో దేవుడు వాడుకొంటాడు. ఏమిటది? అది క్రిందికి అప్పగించుటయై యున్నది.

నీతండ్రి నుండి నీసహజమైన పుట్టుకద్వారా, నీతండ్రి యొక్క సహజమైన గుణలక్షణములు నీకు సంక్రమించునట్టుగానే, జగత్తు పునాదికి మునుపు ముందుగా నిర్ణయించిన దేవుని ఆత్మకూడా అదేవిధముగా వున్నది. దేవుని పూర్తివాక్యము, సంపూర్ణముగా యేసుక్రీస్తు అనే మానవదేహములో తలఎత్తియున్నది, అక్కడ ఆయనలో దేవుడు నాపాపమునకు చెల్లింపు చేసెను. తరువాత ఆయన పునరుద్ధానములో ఆయనతో కూడా నన్ను లేపెను. ఇప్పుడు ప్రతి దయ్యముపై అధికారముతో మరియు శక్తితో ఆయనతో కూర్చుండియున్నాము. ఓ, దేవుడు నీకు ఏమి ఇచ్చియున్నాడో దానిని నమ్మగలిగితే చాలును. కాని నీవు అక్కడ కూర్చుండియుండని యెడల, నీవు దానిని కలిగియుండలేవు. నీవు అక్కడ కూర్చుండియున్నట్లయితే, మరియు దానిని నమ్మినట్లయితే, మరియు నీవు కదులుటకు భయపడినట్లయితే, నీవు దానిని ఎన్నడూ వాడలేవు. కాని నీవు అక్కడ కూర్చుండియున్నట్లయితే, నీవు దానిని వాడగలవు, కారణము నీవు ఏది చేయుటకు నియమించబడ్డావో, దానినే నీవు చేస్తావు.

ఇక్కడ యేసు, ఆయన చెప్పిన సమస్తమూ, ఆయన కేవలము మాటను పలికియున్నాడు, అది అలాగునే జరిగింది (మార్కు 4:35-41). ఆయన కుమారుడుగా దేవుడు, ఆయనను రుజువుచేసియున్నాడు. ఈయన నాప్రియ కుమారుడు, ఈయనయందు నేను ఆనందించుచున్నాను, ఈయన మాటవినుడి (మత్తయి 17:1-18).

ఆయనను గమనించండి (ఇది నాకు ఇష్టము) ఎంత సాహసముగా, ఎంత గంభీరముగా ఆయన తన విమర్శకులముందు నిలబడియున్నాడు. ఆమెన్. “ఈఆలయమును పడగొట్టండి, నేను తండ్రికి ప్రార్ధనచేస్తాను, దానిగూర్చి ఆయన ఏమిచేస్తాడో చూస్తాను,” అని ఆయన అనలేదు. “ ఆలయాన్ని పడగొట్టండి, నేను తిరిగి లేపుతాను. “ (యోహాను 2:19-22). నేను చేయాలనుకొనుచున్నాను. నేను ప్రయత్నించబోవుచున్నాను అనలేదు, నేను దానిని చేస్తాను” అన్నాడు, ఎందుచేత? లేఖనము ఆరీతిగా చెప్పియున్నది. అదే లేఖనము, ఆయన తన శరీరమును లేపునని, మనకుశక్తిని, అధికారములను ఇచ్చునని చెప్పియున్నది. ఆమెన్. నా నామమున . ‘వారు దయ్యములను వెళ్లగొట్టుదురు, వారు అన్యభాషలు మాట్లాడుదురు, వారు

సర్పములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనది త్రాగినను, అది వారికి హానిచేయదు. 1 వారు వ్యాధిగ్రస్తులమీద చేతులుంచినపుడు, వారు స్వస్థతనొందుదురు".

"నీవు నాకు ఎందుకు మొర్రపెట్టుచున్నావు? మాట్లాడి ముందుకు సాగుము" ఓ, ఎంత సాహసము. "ఈదేవాలయమును పడగొట్టండి, నేను దానిని తిరిగి లేపుతాను".

ఓ, ఇప్పుడు గుర్తుంచుకోండి, ఇప్పుడు అది ఆయనేయైయున్నాడు, యోహాను 14:12 లో దానిని చెప్పినది ఆయనే. "నాయందు విశ్వాసముంచువాడు, నేను చేయు క్రియలనే చేయును". అది నిజమేనా? అలాగు చెప్పినవాడు ఆయనే. మార్కు 11:24లో అది యేసు చెప్పాడు, "నీవు ఈకొండను చూసిచెప్పు, (ఈకొండ కొరకు నీవు ప్రార్థన చేయమనిచెప్పలేదు) నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది. జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". ఇప్పుడు, నీవు దానిని ఏదో ఊహాతీతముగా చెప్పుటకాదు, అప్పుడు అది జరగదు, కాని నీలో ఏదోవున్నది, నీవు ఆపని కొరకు అభిషేకించబడియున్నావు, మరియు దానిని చేయుట, అది దేవుని చిత్తమని ఎరిగియున్నావు, మరియు దానిని చెపుతావు. అది తప్పక జరుగవలసియున్నది. దీనిని యేసే చెప్పియున్నాడు. "నాయందు మీరును మీయందు నామాటలును నిలిచియుండిన యెడల మీకేది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును". (యోహాను 17:7).

దానిని చేయుటకు నాకు అధికారము కలదు. కాని దానిని చేయుటకు, ఆదేశముల కొరకు నేను కనిపెట్టవలసియున్నది. చూశారా? దానిని చేయుటకు దేవుని నుండి నాకు అధికారము కలదు, కాని ఇప్పుడు ఆయన ఆదేశములు ఇచ్చినపుడు, ఆమె బాగుపడి ఇంటికి వెళ్ళును. చూశారా? అది సత్యమని నాకు తెలియును.

కాని మొదటగా, మీరు చూడండి. అది అంతా అదే.... ఏఒక్కరు, యేసు తానే స్వయముగా చెప్పాడు, "తండ్రి ఏది చేయుట కుమారుడుచూచునో, అదేకాని తనంతట తాను ఏదియు చేయనేరడు, ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే. చేయును". యోహాను 5:19, మనకు తెలియును. మంచిది "కుమారుడు తనంతటతాను. ఏదియు చేయనేరడు, తండ్రివేటిని చేయుట కుమారుడు చూచునో, వాటినే కుమారుడు చేయును". ఎవరో అన్నారు, "నీకు శక్తి వున్నదని"? ఏమనిషిలో ఏశక్తియూ లేదు. కాని విశ్వాసులముగా మనము అధికారమును కలిగియున్నాము, శక్తికాదు, కాని అధికారము. ఏదిచేయుటకు కూడా మనదగ్గర తగినంత శక్తిలేదు.

కొద్దికాలము క్రితము నేను చెప్పినట్లుగా, లూయిస్విల్లో అక్కడ ఒక పోలీసు నిలబడియున్నాడనుకొందాము. అతడు నాకంటే ఎంతో చిన్నగా వున్నాడు. చాలా చిన్నవ్యక్తి "అతని టోపీ అతని చెవుల వరకు జారి యున్నది. అతని కాకీబట్టలు సగమువరకు

అతని నుండి క్రిందికి వ్రేలాడుచున్నవి. అతడు రోడ్డుమీద నడుచుకొంటూ వెళుతున్నాడు, అతని ప్రక్కన చిన్నపిస్తోలు వున్నది. ఒక చిన్నకర్ర చేతిలో వున్నది, ఒకచిన్న విజిల్ చేతిలోవున్నది. అతడు తెల్లటి చేతిగుడ్డలు ధరించినడుచుకొంటూ వెళుతున్నాడు. వీధులలో కొన్ని 150 హార్స్పవర్ కలిగిన కార్లు సుడిగాలివలె పరుగెత్తుచున్నవి. మంచిది, ఆచిన్న దీనవ్యక్తి, గుర్రములవలె పరుగెత్తుచున్న ఆకారులను అపలేడు. కనీసము ఒక సైకిలును ఆపుటకు కూడా అతనికి శక్తిలేదు. నిశ్చయముగా అతనికి శక్తిలేదు. కాని అతడు రోడ్డుమీద నడుస్తూ వుండగా, అపెద్ద గురుతు ప్రకాశించుచున్నది. తన విజిల్ను ఊది, తనచేతులను పైకి ఎత్తాడు. ఓ సోదరుడా, 300 హార్సపవర్ కలిగిన కారులకు కీచుమని బ్రేకులు పడిపోయాయి, అంతా అయిపోయింది. అది ఆమనిషి యొక్క శక్తికాదు, అతడు కలిగియున్న అధికారము మాత్రమే. అది అంతే.

'అదే సంఘమైయున్నది. వారు ఒక ప్రసిద్ధిగాంచిన పరిశుద్ధబండలు లేక మరేదో అని నీవు పిలువవచ్చు. కాని అది అధికారమైయున్నది. అది దాని వెనుక వున్న అధికారమైయున్నది, ఆ అధికారమే ఆకార్యమును చేసియున్నది.

పరిస్థితుల ప్రమేయము లేకుండా దేవుని చట్టము ఆయన వాక్యముతో పనిచేస్తుంది. ఇప్పుడు, అది నీ సిద్ధాంతముతో పనిచేయదు. అది వాక్యముతో పనిచేస్తుంది. అవును, అది కేవలమ వాక్యముతో పనిచేస్తుంది. అదిఅంతే ఇప్పుడు పరిస్థితులతో ప్రమేయము లేకుండా పనిచేస్తుంది.

నాకు ఏశక్తియూలేదు. నీకును ఏశక్తియూ లేదు. కాని మనము అధికారమును కలిగియున్నాము (ఆమెన్), వాక్యముపై విశ్వాసమను గురుతు వ్రేలాడుచున్నది, "అది సత్యమని నేను నమ్ముచున్నాను". అదే ఆపునది. అప్పుడు నీవు పట్టుదల కలిగి యుండవచ్చును.

ఆచిన్న పోలీసువ్యక్తి అక్కడ నిలబడి, తన ఈల ఊది, చేతులు పైకెత్తినపుడు, మీరు వినండి, ప్రతిదీ ఆగిపోవుచున్నది. అది అతని యొక్క అధికారము. అది నమ్ముటయే. అతని అధికారము.

అలాగే నేను ఒక క్రైస్తవుడనై పరిశుద్ధాత్మతో నింపబడియుంటే, అది ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా వున్నాడని, యేసుక్రీస్తు యొక్క పునరుద్ధానము యొక్క సాక్ష్యములను ధరించియుంటే, ఇది చెయ్యవద్దు, అది చెయ్యవద్దు అనిచెప్పే ఏదయ్యమును నిన్ను త్రోసివేయుటకు అనుమతించవద్దు. నీవు దానిని తప్పక చేస్తావు.

చూశారా, మనకు శక్తిలేదు. ఆపోలీసువ్యక్తికి ఒక కారును కూడా ఆపే ఏశక్తియులేదు. కొన్నిసార్లు అవి 3 లేక 4 వందల హార్స్పవర్ కలిగిన కార్లు, వాటిని అతడు ఏమిచేయగలడు? కాని అతనికి అధికారమున్నది.

అదే సంఘము. యేసుక్రీస్తు యొక్క పునరుద్ధానము ద్వారా, ఆయన వాగ్దాన వాక్యము ద్వారా మనము అధికారమును కలిగియున్నాము. (హల్లెలూయ), “నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేనుచేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటే మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను”. (యోహాను 14:12).

ఆరోమా శతాధిపతి, యేసు కేవలము మాటమాత్రము శెలవిచ్చినచాలునని అతడు. ఒప్పించబడ్డాడు. ఆరోమా శతాధిపతి అన్యుడు, ఏమన్నాడో వినండి, అతడన్నాడు, “నీవు నాయింటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడను కాను. అయితే మాటమాత్రము సెలవిమ్ము, అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడును”. (మత్తయి 8:53-13, లూకా 7:1-10).

నేను సహఅధికారమునకు లోబడినవాడను, నా చేతిక్రిందను సైనికులున్నారు, నేనొకని పొమ్మంటే పోవును, ఒకని రమ్మంటే వచ్చును”. ఎందుచేత? ఆయన (యేసు) అతనికి పైగా ఉన్నాడు. అతడు ఏమి సాక్ష్యమిచ్చుచున్నాడు? “నీవు అన్ని వ్యాధులపై ఆధిపత్యము కలిగియున్నావు. నీవు అన్నిటికిపైగా ఉన్నావు. నీవు గనుక చిన్నమాట పలుకుట నేను విన్నట్లయితే, నా సేవకుడు బ్రతుకును. నేను క్షుణ్ణముగా ఒప్పించబడ్డాను. అది ఏమైయున్నది? అది ఆరోమీయుని విశ్వాసము. అతడు దానిని నమ్మాడు.

యేసు అన్నాడు, “నీదారిని వెళ్ళుము, నీదాసుడు బాగుపడును”. అతడు గొప్ప విశ్వాసమును కలిగియున్నాడని, అట్టిది ఇశ్రాయేలులో కూడా ఆయన చూడలేదని యేసు అన్నాడు. “కేవలము మాట మాత్రము శెలవిమ్ము”. అది ఏమైయున్నది? దూరము ఏమియు భేదము చెయ్యదు, కారణము దేవుడు సర్వాంతర్యామియైయున్నాడు. దేవుడు సర్వశక్తిగలవాడై యున్నాడు. దేవుడు అంతటా వున్నాడు. సర్వశక్తి గలవాడు అక్కడ వున్నాడు. దేవుడు సర్వాంతర్యామియైయుండగా, అనగా ఆయన ప్రతిచోట అన్నిటి మీద వున్నాడు. చూశారా, దేవుడు ఈనిముషములో ఇక్కడ ఎంత గొప్పవాడుగా వున్నాడో, అంతే గొప్పవాడుగా ఆయన జర్మనీలోను, స్విజ్జర్లాండ్లోనూ, ఆఫ్రికాలోనూ కూడా వున్నాడు. అక్కడే నీవు వున్నావు.

అతడు రెండురోజులు ప్రయాణము చేశాడు. తరువాతరోజు, అతడు ఇంటికివెళ్ళకమునుపు, తనయింటి యొద్దనుండి వచ్చుచున్న కొందరు సేవకులను కలుసుకొన్నాడు. వారన్నారు “నీదాసుడు బ్రతికియున్నాడు”.

ఆశతాధిపతి ఎంతో ఆశ్చర్యముతో చివరకు అన్నాడు, “ఏఘడియలో అతడు. బాగుపడుట ప్రారంభమైనది?” అనగా దినములో ఏఘడియ? అతడు అన్నాడు.. ఇంచుమించు 11గంటలకు అతడు బాగుపడుట ప్రారంభమైనది. అప్పుడు రోమీయుడైన ఆశతాధిపతి అదే ఘడియలో “నీదాసుడు బాగుపడునని” యేసు చెప్పినట్లు ఎరిగియుండెను. అతడు నమ్మియుండెను. ఆమెన్.

సర్వశక్తిగలవాడు, సర్వాంతర్యామి, సర్వజ్ఞాని, అనంతుడు, ఆయనే దేవుడు.

ఒక స్త్రీగాని పురుషుడుగాని, వారు ఏస్థితిలో వున్నప్పటికీ నేను లెక్కచెయ్యను, ఆయన వాగ్దానము ద్వారా నీవు అధికారమును కలిగియున్నావు. కారణము మనము డుగువాటి కంటెను, ఊహించువాటికంటేను అత్యధికముగా చేయుశక్తి గల దేవుడు ఎఫెసీ 3:20-21).

***References:***


1. హెబ్రీ. ప్రశ్న-జవాబు. భాగం. 3. పేరా. 631-634
2. వైఖరి మరియు దేవుడు ఎవరు? (50-0815)
3. ఈ చెప్ప యుగపు దేవుడు. పేరా, 67-69.
4. ఎలమొర పెట్టుచున్నావు? పలుకుము. పేజి. 47
5. ప్రశ్న-జవాబులు. సి.ఐ.డి. బుక్. పేజి. 956.
6. వధువు వృక్షముయొక్క పునరుద్ధరణ. పేజి. 23
7. పట్టుదల (64-0619)
8. ఆయనను గూర్చి నగుపడుట. పేజి. 34
9. పరిపూర్ణ మనుష్యుని వ్యక్తిత్వము. పేజి. 26-27.
10. ఒప్పింపజేసినపుడు బాధ్యత కలిగి ఉండుట.
11. కృపలో ఐశ్వర్యవంతుడైన దేవుడు. పేరా. 147.


Translated by: pastor. DANIEL KASTUPALLI,

KRISHNA DIS. ,ANDHRA PRADESH,

INDIA.